మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
సోమవారం 19 అక్టోబర్ 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే... 7 PM

## స్థానిక సంస్థల్లోనూ కూటమికి
# జై కొట్టండి



- సీఎం చంద్రబాబు పిలుపు
- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మూడు రెట్ల వేగంతో సాగుతుందని హామీ
- అభ్యర్థుల ఎంపికలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం స్థానాలు కేటాయింపు
- విద్యావంతులకు, విధ్వంసకారులకు మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలు
- గత ప్రభుత్వ హయాంలోని అరాచకాలపై వీడియోలను ప్రదర్శించిన ముఖ్యమంత్రి

**అమరావతి**

సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కడితే, కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల కలయికతో 'ట్రిపుల్ ఇంజన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్ఠం చేసేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలతో క్షేత్రస్థాయిలో నాయకత్వం బలపడుతుందని, అందుకే సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని వివరించారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే గ్రామీణ ఎన్నికల్లోనూ ఇదే స్థాయిలో కసరత్తు చేస్తామన్నారు. 'ఆయారాం గయారాం' సంస్కృతికి స్వస్తి పలుకుతూ, - మిగతా3లో



## ఓటర్ల జాబితాతో
# బీజేపీ కుట్ర

- దొంగ ఓట్లను చేర్పిస్తూ, ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని అఖిలేశ్ విమర్శ
- పోలింగ్ బూత్‌ల వద్ద కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- మోసం, నిజాయతీ లేకపోవడాన్నే బీజేపీ తన బలంగా భావిస్తుందని వ్యాఖ్య



# రోడ్డును తలపించేలా హోర్డింగ్

- ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర ప్రమాదం
- ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేపై హోర్డింగ్ రూపంలో ప్రమాదం
- రోడ్డుగా భ్రమపడి హోర్డింగ్‌ను ఢీకొట్టి ట్రక్కు డ్రైవర్ దుర్మరణం



# రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి..

- నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి
- తిరుపతి జిల్లాలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటన
- వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదుకు పవన్ ఆదేశం
- నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలని అధికారులకు సూచన
- ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరమన్న డిప్యూటీ సీఎం
- 'పల్లె పండుగ 3.0' కింద వారం క్రితమే రోడ్డు నిర్మాణం

# స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాల మోహరింపుపై వైసీపీకి ఎదురుదెబ్బ

- పిటిషన్ కొట్టేసిన హైకోర్టు
- సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్
- ఏపీలో పరిస్థితులు పశ్చిమబెంగాల్‌లా లేవని వాదించిన ప్రభుత్వం
- రాష్ట్ర పోలీసులతోనే ఎన్నికల భద్రత




# 50 డిగ్రీలకు చేరనున్న ఎండలు?



- గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన
- సూపర్ ఎల్‌నినోతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తుమ్మల వ్యాఖ్య
- వర్షాలు తగ్గితే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం
- గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు
- దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం
- భద్రాద్రి జిల్లా అమ్మగారిపల్లి వద్ద ఆనకట్టను మంత్రి పరిశీలన

**హైదరాబాద్**

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి - మిగతా3లో



## కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

- నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్
- లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక
- మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

## కరవు, ఎల్ నినో ఎఫెక్ట్..
# కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

- రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం, ఆరుగురు మంత్రులతో కమిటీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కమిటీ చైర్మన్ బాధ్యతలు
- కమిటీలో మొత్తం ఆరుగురు మంత్రులకు చోటు
- కరవు పరిస్థితులను పర్యవేక్షించి ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న కమిటీ



**హైదరాబాద్**

రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో పరిస్థితులను సమీక్షించి, నివారణ చర్యలు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహరించనుండగా, ప్రణాళికా శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ - మిగతా3లో



## విజయ్ పార్టీకి రూ.13.3 కోట్ల విరాళాలు

- విజయ్ టీవీకేకు 2025-26లో రూ.13.3 కోట్ల విరాళాలు
- మొత్తం విరాళాల్లో ఆధవ్ అర్జున, ఆర్‌వీ రంజిత్‌కుమార్ నుంచే 99 శాతం విరాళాలు
- రూ.8.2 కోట్లు అందించిన ఆధవ్ అర్జున
- రంజిత్‌కుమార్ రూ.5 కోట్ల విరాళం

